మరో రికార్డుకు నిఫ్టీ

ముంబై, ఆగస్టు 28: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా పదోరోజు లాభాల్లో ముగిశాయి. ఐటీ, టెక్, హెల్త్‌కేర్ సూచీలకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ సూచీలు కదం తొక్కడం కలిసొచ్చింది. ముఖ్యంగా నిఫ్టీ మరో చారిత్రక గరిష్ఠ స్థాయికి ఎగబాకింది. 34.60 పాయింట్లు అందుకొని 25,052 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 73.80 పాయింట్లు అందుకొని 81,785.56 వద్ద ముగిసింది. ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, సన్ ఫార్మా, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.

రిలయన్స్-డిస్నీ డీల్‌కు సీసీఐ ఆమోదం

రూ.70వేల కోట్లతో దేశీయ అతిపెద్ద మీడియా గ్రూప్

న్యూఢిల్లీ, ఆగస్టు 28: రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్)కు చెందిన మీడియా ఆస్తులు-సంస్థలు, వాల్ట్ డిస్నీ కంపెనీల మధ్య కుదిరిన విలీన లావాదేవీకి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో రూ.70,000 కోట్ల విలువతో దేశంలోనే అతిపెద్ద మీడియా సంస్థ ఏర్పాటుకు లైన్ క్లియరైంది. ఈ డీల్‌తో ఆర్ఐఎల్‌లోని వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్, డిజిటల్18 మీడియా లిమిటెడ్, వాల్ట్ డిస్నీకి చెందిన స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, స్టార్ టెలివిజన్ ప్రొడక్షన్స్ లిమిటెడ్‌ల చానళ్లు ఏకం కానున్నాయి. కొత్త సంస్థలో రిలయన్స్‌కు 63.16 శాతం వాటాలుంటాయి. వాల్ట్ డిస్నీకి 36.84 శాతం వాటా ఉంటుంది. ఇందులో రెండు స్ట్రీమింగ్ సర్వీసులు, 120 టెలివిజన్ చానళ్లుంటాయి. ఇక ఈ జాయింట్ వెంచర్‌లో రూ.11,500 కోట్ల పెట్టుబడులను రిలయన్స్ పెట్టనున్నది. సోనీ, నెట్‌ఫ్లిక్స్‌లకు ఇది గట్టి పోటీనిస్తుందని మార్కెట్ వర్గాల అంచనా. కొత్త సంస్థ అధిపతిగా నీతా అంబానీ ఉండనున్నారు. ఉపాధ్యక్షుడిగా డిస్నీకి చెందిన ఉదయ్ శంకర్ ఉంటారు. కాగా, దీనికి ఎన్‌సీఎల్‌టీ ఆమోదం కూడా రావాల్సి ఉన్నది.

ఎస్బీఐ బలోపేతమే లక్ష్యం

బ్యాంక్ కొత్త చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం సారథ్య బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ బిడ్డ

న్యూఢిల్లీ, ఆగస్టు 28: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) సారథ్య బాధ్యతలను తెలంగాణ బిడ్డ చల్లా శ్రీనివాసులు శెట్టి స్వీకరించారు. ఎస్బీఐ చైర్మన్‌గా మంగళవారం సాయంత్రం దినేశ్ ఖారా పదవీ విరమణ చేసిన నేపథ్యంలో బుధవారం ఆయన స్థానంలోకి శ్రీనివాసులు శెట్టి వచ్చారు. ఎస్బీఐని అత్యంత విలువైన ఆర్థిక సంస్థగా నిలుపుతామని, మరిన్ని లాభాలను సాధించేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా తన సందేశంలో శెట్టి పేర్కొన్నారు. బ్యాంక్ 50 కోట్లకుపైగా కస్టమర్లకు సేవలందిస్తుండటం గర్వకారణమన్నారు. గడిచిన దశాబ్ద కాలంలో మార్కెట్ విలువపరంగా ఎస్బీఐ 17 స్థానాలు ఎగబాకి 35వ స్థానానికి చేరినట్టు గుర్తుచేశారు. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఎస్బీఐ లాభం 22 శాతం వృద్ధితో రూ.61,077 కోట్లుగా నమోదైన విషయం తెలిసిందే. కాగా, ఎస్బీఐకి శెట్టి 27వ చైర్మన్. 1965 సెప్టెంబర్ 26న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లా (ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల్ జిల్లా)లోగల పెద్దపోతుల పాడు గ్రామంలో ఆయన జన్మించారు.

36 ఏండ్లుగా..

ఎస్బీఐలో శ్రీనివాసులు శెట్టి దాదాపు 36 ఏండ్లుగా కొనసాగుతున్నారు. అగ్రికల్చర్‌లో బ్యాచ్‌లర్ ఆఫ్ సైన్స్‌ను అభ్యసించిన శెట్టి.. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకర్స్ సర్టిఫైడ్ అసోసియేట్. ఇక 1988లో ఎస్బీఐ బరోడా శాఖలో ప్రొబెషనరీ ఆఫీసర్‌గా శెట్టి బ్యాంకింగ్ కెరియర్‌ను ప్రారంభించారు. వివిధ శాఖల్లో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగారు. ఇలా ఎస్బీఐ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) స్థాయికి వచ్చారు. ఈ క్రమంలోనే ఎస్బీఐ ఎండీల్లో సీనియర్‌గా ఉండటంతో శ్రీనివాసులు శెట్టి చేతికే ఇప్పుడు బ్యాంక్ పగ్గాలు దక్కాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పలు టాస్క్ ఫోర్స్‌లు/కమిటీలకూ ఈయన నేతృత్వం వహించారు. ఎస్బీఐ రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్ పోర్ట్‌ఫోలియోలనూ చూశారు.

విశేష అనుభవం

గడిచిన మూడున్నర దశాబ్దాలకుపైగా కాలంలో ప్రతీ విభాగంలో తన నైపుణ్యం, ప్రతిభతో శెట్టి మెప్పించారు. కార్పొరేట్ క్రెడిట్, రిటైల్, డిజిటల్, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, డెవలప్డ్ మార్కెట్ల బ్యాంకింగ్‌లలో విశేష అనుభవాన్ని గడించారు. స్ట్రెస్డ్ అసెట్స్ రిజల్యూషన్ గ్రూప్ డిప్యూటీ ఎండీగా, కార్పొరేట్ అకౌంట్స్ గ్రూప్‌లో జీఎం-సీజీఎంగా, ఇండోర్‌లోని కమర్షియల్ బ్రాంచ్‌లో డిప్యూటీ జీఎంగా, న్యూయార్క్ ఎస్బీఐ శాఖ ఉపాధ్యక్షుడు, అందులోని సిండికేషన్స్ అధిపతిగా విధులు నిర్వర్తించారు. దీంతో శెట్టి ఆధ్వర్యంలో ఎస్బీఐ మరింత పురోగమించగలదన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయిప్పుడు.

ఐవోసీ తాత్కాలిక చైర్మన్‌గా సతీశ్

న్యూఢిల్లీ, ఆగస్టు 28: ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)లకు కేంద్ర ప్రభుత్వం బుధవారం తాత్కాలిక చైర్మన్‌లను ప్రకటించింది. ఈ సంస్థలకు పూర్తిస్థాయిలో చైర్మన్లను నియమించే ప్రక్రియ ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలోనే కేంద్రం ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నది. కాగా, ఐవోసీ మార్కెటింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సతీశ్ కుమార్ వడుగూరిని ఆ సంస్థ తాత్కాలిక చైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర చమురు మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అలాగే హెచ్‌పీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్‌గా ఉన్న రజ్నీశ్ నారంగ్‌ను ఆ కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా నియమిస్తూ ఆర్డర్ ఇచ్చింది. సెప్టెంబర్ 1 నుంచి మూడు నెలలపాటు వీరిరువురు ఈ పదవుల్లో ఉండనున్నారు. ఈ నెలాఖరున ఐవోసీ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య, హెచ్‌పీసీఎల్ చైర్మన్ పుష్ప కుమార్ జోషి పదవీ విరమణ పొందుతున్నారు. ఈ క్రమంలోనే వారి స్థానంలో సతీశ్, రజ్నీశ్‌లను తీసుకొస్తున్నారు.

అపోలోతో అవెస్తజెన్ దోస్తీ

చెన్నై, ఆగస్టు 28: లైఫ్ సైన్సెస్ కంపెనీ అవెస్తజెన్ లిమిటెడ్, అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌లో భాగమైన అపోలో ఆయుర్వేద్ కలిసి ఓ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేశాయి. ఇందులోభాగంగా మెడికల్ ఫుడ్, ఇతర ఆహార పదార్థాలను తయారు చేయనున్నాయి. అవెస్తఆయుర్వేద్ అనే ఉమ్మడి బ్రాండ్ కింద వీటిని మార్కెట్‌లో విక్రయించనున్నారు. తమ ఈ భాగస్వామ్యం మెడికల్ ఫుడ్, డైటరీ సప్లిమెంట్స్ మార్కెట్‌లో గొప్ప ముందడుగు కాగలదని అపోలో హాస్పిటల్స్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతా రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్‌లో జీక్యూజీ వాటా పెంపు

న్యూఢిల్లీ, ఆగస్టు 28: ప్రైవేట్ ఈక్విటీ సంస్థ జీక్యూజీ పార్ట్‌నర్స్..జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్‌లో తన వాటాను 5.17 శాతానికి పెంచుకున్నది. రూ.433 కోట్లతో 0.43 శాతం వాటాను బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసింది. దీంతో ప్రస్తుతం 4.74 శాతంగా ఉన్న వాటా 5.17 శాతానికి చేరుకున్నది. ఈ నెల 23న ముగిసిన కంపెనీ షేరు ధర రూ.95.85 ఆధారంగా రూ.433 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసింది. ప్రస్తుతం కంపెనీ ఢిల్లీ, హైదరాబాద్, గోవాలో విమానాశ్రయాలను నిర్వహిస్తున్నది.

నైపుణ్యంపై నజర్

- వచ్చే నాలుగేండ్లలో 50వేల మందికి శిక్షణ
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ (ఎన్ఎస్ఐసీ) సహకారంతో వచ్చే 3-4 ఏండ్లలో 50వేల మంది యువతకు వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణను అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. ఎన్ఎస్ఐసీ, తెలంగాణ పరిశ్రమలు, వాణిజ్య శాఖల మధ్య నైపుణ్య శిక్షణకు సంబంధించి బుధవారం సచివాలయంలో ఓ అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నైపుణ్యాభివృద్ధి వల్ల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మెరుగైన మానవ వనరులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇక ఈ ఒప్పందంతో ముడి సరుకు కొనుగోలు, ఉత్పత్తుల విక్రయాల్లో చిన్న పరిశ్రమలకు ఎన్ఎస్ఐసీ సహకరిస్తుందని వివరించారు. జాతీయ బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడంలోనూ కృషి చేస్తుందన్నారు. అత్యధిక ఉపాధి అవకాశాలను చిన్న పరిశ్రమల ద్వారానే పెంపొందించడం సాధ్యమవుతుందని, అందుకే తమ ప్రభుత్వం వాటి వృద్ధి, విస్తరణల కోసం పాటుపడుతున్నదని చెప్పుకొచ్చారు. కాగా, జిల్లా స్థాయిలో నైపుణ్యాభివృద్ధిపట్ల ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తామని మంత్రి తెలిపారు. దీని కోసం తేజస్ (తెలంగాణ ఎంటర్‌ప్రెన్యూర్స్ జర్నీ ఫర్ యాస్పిరేషన్స్ అండ్ అచీవింగ్ సక్సెస్) పేరిట ఓ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు వెల్లడించారు. ఎన్ఎస్ఐసీ చైర్మన్ సుబ్రాంశు శేఖర్ ఆచార్య, తెలంగాణ పరిశ్రమల శాఖ కమిషనర్ మల్సూర్, టీ-వర్క్స్ సీఈవో జోగిందర్ తనికెళ్ల, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈవో శ్రీకాంత్ నాగప్ప తదితరులు ఈ ఎంవోయూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టెక్నో పెయింట్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్

హైదరాబాద్, ఆగస్టు 28: పెయింట్స్ రంగంలో ఉన్న టెక్నో పెయింట్స్..హైదరాబాద్‌లో తన తొలి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. 2,100 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో రెండు వందలకుపైగా ఉత్పత్తులను ఆఫర్ చేస్తున్నట్లు టెక్నో పెయింట్స్ సీఎండీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఏడాదికాలంలో అన్ని మెట్రో నగరాల్లో ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్లాంట్లో ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభించినట్లు, దేశీయంగా డిమాండ్ అధికంగా ఉండనుండటంతో ఈ యూనిట్ సామర్థ్యాన్ని మరింత పెంచుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చాలో కోల్డ్ వార్

రాష్ట్ర అధ్యక్షుడి నియామకం చెల్లదంటూ జిల్లా నాయకుల ప్రకటన

వరంగల్, ఆగస్టు 28 : బీజేపీ ఎస్సీ మోర్చా నాయకుల మధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ప్రకటించిన నియామకం చెల్లదంటూ హనుమకొండ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సంద్ర మధుకు సూచిస్తూ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతిలాల్ ప్రకటన విడుదల చేశారు. దీంతో పార్టీలో నాయకుల మధ్య కోల్డ్‌వార్ బయటపడింది. రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ కమలాపూర్‌కు చెందిన తాడెం రాజేందర్‌ను నియమించడం చెల్లదని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ జయంతిలాల్ ఆ ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గమనించాలని పేర్కొన్నారు.

ఆత్మకూరు ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

ఎస్సై జక్కుల పరమేశ్వర్

ఆత్మకూరు, ఆగస్టు 28: ఎస్సైగా జక్కుల పరమేశ్వర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ సిబ్బంది ఆయనను పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గుడుంబా, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు.

గంజాయి రవాణాదారుడి అరెస్ట్

కాశీబుగ్గ, ఆగస్టు 28: వరంగల్ 14వ డివిజన్ ఎనుమాముల పరిధిలో బుధవారం గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు. ఎనుమాములలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా ఓ వ్యక్తి కనిపించాడు. వెంటనే అతడిని వివరాలు అడుగుతుండగా పారిపోయేందుకు యత్నించాడు. పట్టుకుని అతడిని వద్ద ఉన్న బ్యాగును పరిశీలించగా మూడు గంజాయి ప్యాకెట్లు లభించాయి. ఒడిశా రాష్ర్టానికి చెందిన దీపక్ సబర్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. అవసరాలకు జీతం సరిపోక సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈనెల 27న ఒడిశాలో రైలు ఎక్కి పుణేకు ఆరు కిలోల గంజాయి తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో వరంగల్ రైల్వేస్టేషన్‌లో రైలు మిస్ అయ్యాడు. దీంతో ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఏరియాకు రాగా, పోలీసులకు చిక్కినట్లు ఎస్సై ఎం.రాజు తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన టీజీవోఏ నాయకులు

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సన్మానిస్తున్న టీజీవోఏ నాయకులు

వరంగల్, ఆగస్టు 28 : వరంగల్ పర్యటనకు విచ్చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్‌లో టీజీవోఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్‌రావు నేతృత్వంలో నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. టీజీవోఏ నాయకులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, కోలా రాజేశ్‌కుమార్, అన్వర్ హుస్సేన్, డాక్టర్ మహేశ్‌కుమార్, రవింద్ర, రాజేశ్‌కుమార్, అజరుద్దీన్ పాల్గొన్నారు.

సూరారంలో శ్రీకృష్ణుడి విగ్రహం ఊరేగింపు

శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

ఎల్కతుర్తి, ఆగస్టు 28: మండలంలోని సూరారంలో ప్రబోధానంద యోగీశ్వరుల శిష్యబృందం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవాన్ విగ్రహాన్ని ఊరేగించారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని గ్రామంలో శ్రీకృష్ణ విగ్రహానికి మూడు రోజుల పాటు పూజలు చేశారు. బుధవారం చివరి రోజు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో కోలాటాలతో ఊరేగింపులో పాల్గొని శ్రీకృష్ణుడి శ్లోకాలను పఠించారు. హుజూరాబాద్ కమిటీ అధ్యక్షుడు బాణాల రవీందర్ రెడ్డి, నిరంజన్ సిద్ధాంతి, ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు సతీష్‌చారి, రమేశ్‌చారి, గోపీకృష్ణ, వంశీకృష్ణ, రాంబాబు, రామస్వామి, తిరుపతి, శ్రీకుమార్, శివసాయి, నరేష్, రాహుల్, సరిత, జ్యోతి, హిమబిందు, చంద్రమ్మ, మౌనిక, దివ్య, శకుంతల, శ్రీదేవి, రాధిక, రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఆత్మకూరు, ఆగస్టు 28: పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని నాగయ్యపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. గ్రామంలోని అన్ని వాడలను కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ బీరం సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేరెళ్ల రమేశ్, నాయకులు మాదాసి శ్రీధర్, గుండాల క్రాంతి, కక్కెర్ల రాజు, ముద్దం కృష్ణంరాజు పాల్గొన్నారు.

మక్కలకు రికార్డు స్థాయి ధర

క్వింటాల్‌కు రూ. 2,911

రైతులు బానోత్ ధన్‌సింగ్, పి.రవీందర్

కాశీబుగ్గ, ఆగస్టు 28: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం మక్కల ధర రికార్డు స్థాయిలో పలికింది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 2090 కాగా, రూ. 2,911 పలికినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. అలాగే, కొత్త మక్కలు ప్రారంభం రోజు క్వింటాల్‌కు రూ. 2905 ధర పలికింది. మార్కెట్ చరిత్రలోనే ఈ ధర రికార్డు అని అధికారులు తెలిపారు. సంగెం మండలంలోని చెందిన బాలూనాయక్‌తండా గ్రామానికి చెందిన బానోత్ ధన్‌సింగ్ 22 బస్తాలు తీసుకురాగా, సురేశ్ ఎంటర్‌ప్రైజెస్ ఖరీదు వ్యాపారి కొనుగోలు చేశారు. అలాగే, కొత్త మక్కలు భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని జూబ్లీనగర్‌కు చెందిన పి.రవీందర్ 30 బస్తాలు తీసుకురాగా, క్వింటాల్‌కు రూ.2,905 ధరతో దివ్యజ్యోతి ఎంటర్‌ప్రైజెస్ అడ్తి ద్వారా వెంకటరమణ ఎంటర్‌ప్రైజెస్ ఖరీదు వ్యాపారి కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థుల ఆందోళన

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 28: తమ సమస్యలు పరిష్కరించాలని హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ విద్యార్థులు బుధవారం ఆందోళన చేపట్టారు. కాలేజీ బయట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాలేజీలో సరైన సౌకర్యాలు సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

ఆర్ట్స్ కాలేజీలో బైఠాయించి ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ఎంపీ కావ్యను కలిసిన వడుప్సా నాయకులు

వరంగల్, ఆగస్టు 28 : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వడుప్సా, ట్రస్మా నాయకులు కలిశారు. బుధవారం వడ్డేపల్లిలోని వారి స్వగృహంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మినేని భూపాల్‌రావు, వడుప్సా వరంగల్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం కనకయ్య ఆధ్వర్యంలో నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వడుప్సా వరంగల్ డివిజన్ చీఫ్ అడ్వయిజర్ యాద విద్యాసాగర్, కార్యదర్శి జన్ను విలియమ్స్, కోశాధికారి బలవారి సుధీర్, మీడియా కన్వీనర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సామల శశిధర్‌రెడ్డి, మురళీ పాల్గొన్నారు.

ఎంపీ కావ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వడుప్సా, ట్రస్మా నాయకులు

సైబర్ నేరాలపై సదస్సు

ధర్మసాగర్, ఆగస్టు 28: మండల కేంద్రంలోని బాలికల జడ్పీ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక సహకారంతో బుధవారం ధర్మసాగర్ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సైబర్ సెక్యూరిటీ ఏసీపీ విజయ్‌కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు సైబర్ పరిజ్ఞానం అవసరమని, డిజిటల్ యుగంలో ఆన్‌లైన్‌లో ఎక్కువ సమయం గడపడంతో సైబర్ మోసాలు, బెదిరింపులకు గురవుతున్నారని తెలిపారు. అటవీశాఖ రిటైర్డ్ అధికారి పురుషోత్తం పర్యావరణ పరిరక్షణ విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11,15,11.30,2.30,6.15,6.30,9.30PM

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పుర 11.00,2.30,6.15,9.30
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 7.30,11.15,2.30,6.15,10.00
దేవి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
తారకరామ - కాచిగూడ 11.00,2.15,6.00,9.15

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.00,8.00,8.00,8.30,11.15, 11.45,12.00,3.00,6.15,9.30 లార్జ్‌స్క్రీన్ 8.00,11.15,2.25,7.50,11.00
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 9.00,9.15,12.30,12.45, 4.00,4.15,7.30,7.45, 11.00,11.15PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.10,9.40,12.40, 4.10,7.40,11.10PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.10,9.45,12.40,4.10, 7.30,7.40,11.10PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.00,9.10,9.30,12.30, 12.40,4.00,4.10,7.30, 7.40,10.40,11.00,11.10pm
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 8.50,9.00,9.30,9.45,9.55, 10.05,12.20,12.30,1.15, 3.50,4.00,7.20,7.30,7.40 10.50,11.00,11.10PM
PVR గలేరియా - పంజాగుట్ట 9.00,9.10,9.30,12.30, 12.40,4.00,4.10,7.20,7.30, 7.40,10.40,11.00,11.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.00,9.10,10.05,12.30, 12.40,4.00,4.10,7.30, 7.40,11.00,11.10PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 9.00,9.10,9.30,12.30, 12.40,4.00,4.10,7.30,7.40, 10.40,11.00,11.10 PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 9.00,9.30,12.30,4.00 7.15,7.30,11.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 9.00,9.15,12.30,12.45, 4.00,4.15, 7.30,7.45, 11.00,11.15 PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 9.00,9.30,12.20,12.50,3.50 7.20,7.50,10.50,11.20PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 9.00,9.30,12.20,12.50,3.50 7.20,7.50,10.50,11.20PM
Cinepolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 9.00,9.15,9.30.12.20, 12.35,3.50,4.05,4.20, 7.20,7.50,10.50,1.05,11.20PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 9.00,9.15,9.30,12.20 12.35,3.50,4.05,4.20,7.20, 7.50,10.50,11.05.11.20PM
Cinepolis సుధ - శాలిబండ 9.00,9.30,12.20,12.50,3.50, 7.20,7.50,10.50,11.20
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 9.00,9.20,12.30,12.55, 3.50,4.00,4.30,7.20,7.30, 10.30,10.50,11.00PM
INOX జి.వి.కె.ఎమ్ - మదీనాగూడ 9.00,9.30,10.00,11.00,12.30, 12.55,2.30,3.50,7.10,7.20, 7.30,10.40,10.50,11.00PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 9.15,10.00,10.45,11.45,2.15, 3.15,5.45,6.45,9.15,10.15PM
INOX సత్యనారాయణ మాల్ - కూకట్‌పల్లి 9.00,9.30,10.00,11.00,12.30, 2.30,4.00,4.30,6.00,7.30, 9.30,10.20,11.00PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 9.00,9.30,11.10,12.30,3.45, 4.00,6.10,7.30,9.40,10.30PM
INOX PRISM మాల్ - గచ్చిబౌలి 8.45,9.45,12.15,3.45 ,7.15,7.30,10.45
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 9.00, 9.30,12.30,4.00, 7.15,7.30,11.00 PM
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 9.00,9.30,12.30,4.00, 7.15,7.30,11.00PM
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.00,9.30,12.30,4.00, 7.15,7.30,11.00PM
మిరాజ్ రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.10,10.00,12.40, 4.10,7.40,11.10PM
మిరాజ్ లక్ష్మీనరసింహ - మియాపూర్ 9.10,10.00,12.40, 4.10,7.40,11.10PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 8.00,8,15,10.00,11.15 12.15,1.15,2.30,3.30, 4.30,5.45,7.45,9.00, 10.00,11.00PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 9.00,10.30,12.15,3.30, 6.45,9.00,10.00,10.30
MOVIETIME ప్రైమ్ మాల్ - సనత్‌నగర్ 9.00,12.15,3.30, 6.45,10.00,10.15PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.00,8.05,8.30,9.00, 11.15,12.15,2.30, 3.30,4.45,5.45,6.45, 9.00,10.00,11.15PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 9.30,12.45,4.00,7.15,10.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 9.30,10.00,12.45,4.00, 7.15,7.30,10.30 PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 9.30,12.45,4.00,7.15,10.30 PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 8.00,8.00,10.00,12.30,3.45 7.00,7.15,7.30,10.15,11.00
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 9.45,12.45,4.00,7.15,10.30PM
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 9.30,12.45,4.00,7.15,10.30PM
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 9.05,9.20,9.40,12.15, 12.30,12.50,3.45,3.55, 4.15,6.55,7.05,7.20, 10.20 10.30,10.45PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.05,9.20,12.25,12.40,3.45 4.00,7.05,7.20,10.25,10.40
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 9.00.12,30,4.00,7.20,10.55PM
టివోలి - సికింద్రాబాద్ 9.00,12.25.3.50,7.20,10.50PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 10.45, 2.15, 5.50, 9.15 PM
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 9.30,10.00,12.45,4.00, 7.15,7.30,10.30PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,11.15,12.45,1.15, 3.30, 4.35,7.05,7.55,10.25.11.15
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.00, 2.30, 6.15, 9.45 PM
జెపి ఎ/సి - చందానగర్ 9.30,10.00,12.45,4.00, 7.15,10.15,10.30PM

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.30,6.00,9.30
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
ఏషియన్ లక్ష్మీ కళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
రాజ్యలక్ష్మీ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
ముక్తా రామకృష్ణ - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సాయిపూజ - సూరారం 11.00,2.30,6.00,9.30
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 8,00,11.45,2.45,6.45,9.45
ముక్తాసెన్సేషన్ - ఖైరతాబాద్ 11.15,2.30,6.15,9.30PM
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00 PM
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.00,2.15,6.00,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 7.20,11.30,2.45,6.30,9.45
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15.2.50.6.30.10.15
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 10.45,2.15,5.45,9.15
కృష్ణసినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
అలంకార్ - లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.15
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 7.30,11.15,2.30,6.15,9.30
BR హైటెక్ - మాదాపూర్ 7.25,11.00,2.30,6.00,9.30
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 10.45,2.15,5.45,9.15
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.15,6.00,9.15
రాఘవేంద్ర ఎ/సి - బీబీనగర్ 11.30,2.30,6.15,9.30
శెట్టిసినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.30,6.00,9.15

వరంగల్ జిల్లా
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్‌యస్2 - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
SVC సూర్యకళామందిర్ - మహబూబాబాద్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
భవాని ఎ/సి - కాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయ డీలక్స్ ఎ/సి - పరకాల
ASIAN రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మీ ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
మహాలక్ష్మీ - స్టేషన్‌ఘన్‌పూర్
విబికె మూవీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూర్‌నాగారం
సూర్యకళామందిర్ - నెక్కొండ
తిరుమల ఎ/సి - పాలకుర్తి
మోహన్ ఎ/సి - కేసముద్రం
భారతీయ టాకీస్ - వర్ధన్నపేట్
నారాయణ - హసన్‌పర్తి
ఖమ్మం జిల్లా
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
శ్రీసాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర - మణుగూరు
కళాంజలి ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట్
రఘు పిక్చర్ ప్యాలెస్ - చేర్యాల
వాసవి 70 ఎంఎం ఎ/సి - వైరా
బాలాజీ 70 ఎ/సి - దమ్మపేట్
శ్రీదుర్గ 70 ఎ/సి - బోనకల్
సాయి బాలాజీ - నేలకొండపల్లి
లక్ష్మీ సినీప్లెక్స్ ఎ/సి - కల్లూరు
కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
ముక్తశ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
యస్.ఆర్ శ్రీనివాస - మంథని
ఏషియన్ సాయి కృష్ణ - మెట్‌పల్లి
లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
రాజశ్రీ సినిమాస్ - రాయికల్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
సారథి కళామందిర్ - కమలాపూర్
చంద్ర 70 ఎ/సి - ధర్మపురి
నిజామాబాద్ జిల్లా
లలిత మహల్ - నిజామాబాద్
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
పరమేశ్వర ఎ/సి - బిచుకుంద
సుదర్శన్ 70 ఎ/సి - భీమ్‌గల్
వెంకటేశ్వర 70 ఎ/సి - పిట్లం
వెంకటేశ్వర 70 ఎ/సి - దర్పల్లి
రామ్‌ప్రతాప్ ఎ/సి - నాగిరెడ్డిపేట్
లక్ష్మీ 70 ఎ/సి - ఎల్లారెడ్డి
మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
ASIAN శ్రీనివాస - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ ఎ/సి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట
అశోక్ ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజ
SVC వెంకటేశ్వర - ఆమన్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
రాఘవేంద్ర ఎ/సి - మక్తల్
రాఘవేంద్ర ఎ/సి - దేవరకద్ర
వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేర్
శ్రీనివాస 70 ఎ/సి - కడ్తాల్
వసుంధర ఎ/సి - ముక్తిపాడు
నల్గొండ జిల్లా
SVC నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర ఎ/సి - మిర్యాలగూడ
విట్టోస్ ఎ/సి - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట్
తిరుమల మల్టీప్లెక్స్ - సూర్యాపేట్
ASIAN శ్రీనివాస - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
వసుంధర ఎ/సి - భువనగిరి
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
సుజన ఎ/సి - చిట్యాల్
వెంకటేశ్వర ఎ/సి - తిరుమలగిరి
లక్ష్మీ 70 ఎ/సి - మాల్
లక్ష్మీ ఎ/సి - యాదగిరిగుట్ట
వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ
వెంకటరమణ - నేరేడ్‌చర్ల
సత్యనారాయణ - చండూర్
MRR సాయిరాం - పోచంపల్లి
పద్మావతి పిక్చర్‌ప్యాలెస్ - దామరచర్ల
తారాసినిమా - మోత్కూర్
ఆదిలాబాద్ జిల్లా
నటరాజ్ 70 - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
ASIAN శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
మహానంది ఎ/సి - లక్షెట్టిపేట
రాఘవేంద్ర ఎ/సి - జన్నారం
పిక్చర్ హౌస్ ఎ/సి - ఆసిఫాబాద్
మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
ASIAN బాలాజీ ఎ/సి - సిద్దిపేట్
ఎన్ సినిమాస్ (సితార) - సంగారెడ్డి
జ్యోతి ఎ/సి - సదాశివపేట్
ASIAN మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్
సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్
వెంకటేశ్వర ఎ/సి - నారాయణఖేడ్
వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక
రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
SVC శ్రీతిరుమల - తాండూర్
శ్రీభవాని ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ల
రాయచూరు
పద్మనాభ ఎ/సి - రాయచూరు
మిరాజ్ సినిమాస్ - రాయచూరు
కనకదుర్గ ఎ/సి - గంగావతి
కొడాలసంగమేశ్వర - సింధనూరు
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
శివ 70 ఎ/సి - కొప్పల్
పద్మావతి ఎ/సి - కర్టగి
లక్ష్మీపిక్చర్‌ప్యాలెస్ - దేశాయ్‌క్యాంప్
మారుతి - కుష్టగి